జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 25-12-2025 పేజీలు : 12



## ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

- మెరుగైన దిగుబడి.. అధిక ఆదాయం - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

# యూరియా బేఫికర్..



సిరిసిల్ల : యాసంగిలో రైతులకు యూరియా తిప్పలు తప్పించే దిశగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. వానాకాలం సీజన్లో ఎరువుల కోసం రైతులు గంటలు, రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడి ఇబ్బందులు పడ్డారు. చెప్పులు, పాసుబుక్కులు క్యూలైన్లలో పెట్టారు. పోలీస్ బందోబస్తుతో ఎరువులు సరఫరా చేసిన పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తాజాగా ఈనెల 20వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్‌తో యూరియా కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. యూరియా సరఫరా చేసే అంశంలో ప్రభుత్వ నిర్ణయంపై మొదట్లో స్పందన కనిపించకపోయినా తర్వాత యాప్ వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆలోచనల్లోకి రైతులు వచ్చారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుంటే మూడు విడతలుగా సమీప డీలర్ నుంచి యూరియా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యాప్‌ను ప్లేస్టోర్ ద్వారా మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకుని యూరియాను బుక్ చేసుకోవచ్చు.

## వైఎస్ఆర్ పట్టాలను కాలరాస్తున్న రామగుండం ఎమ్మెల్యే

హెచ్ ఆర్ సి,డీజీపీ కి ఫిర్యాదు చేస్తాం

అధికార పార్టీ కార్యకర్తల్లా పోలీసులు

కూల్చిన చోటనే పునర్మించాలి

బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్



గోదావరిఖని , డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ ఆర్ పంపిణీ చేసిన పట్టాలను ప్రస్తుత ఎమ్మెల్యే కాలరాస్తున్నారని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ళ మహేష్,రామగుండం నియోజకవర్గ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ ఆరోపించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రామగుండం ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో వై ఎస్ ఆర్ ఇచ్చిన పట్టాలలో కార్పొరేషన్ అనుమతులతో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇది పూర్తి చట్టవిరుద్ధమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా కూల్చిన నిర్మాణాలకు తాము అండగా ఉంటామని,బాధితులకు నష్టపరిహారం చెల్లించేవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు ఆకుల భూమయ్య

## ప్రజా సంఘాల నాయకులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు, విప్లవోద్యమ నేత కామ్రేడ్ ఆకుల భూమయ్య 12వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద, జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ.. 1950లో కాచాపూర్ గ్రామంలో జన్మించిన భూమయ్య విద్యార్థి దశ నుంచే ప్రగతిశీల ఉద్యమాల్లో భాగస్వామి అయ్యారని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారని, ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే రైతాంగ, విద్యా ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ సాధన లక్ష్యంగా వరంగల్ డిక్లరేషన్, తెలంగాణ జనసభ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడనే భయంతోనే 2013 డిసెంబర్ 24న భూమయ్యను హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఆదివాసీ హక్కుల చట్టాలను అమలు చేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించడమే భూమయ్యకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్, రైతు సంఘం, పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలి

## -కలెక్టరేటు ఎదుట రిటైర్డు ఉద్యోగుల ధర్నా

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, డిసెంబర్24(ప్రజాజ్యోతి):** పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ పెన్షనుదారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి కలెక్టరేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2024లో పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు 20నెలలు గడిచినా పెన్షను ప్రయోజనాలు, ఏరియర్స్, ప్రావిడెంట్ ఫండ్, జిపిఎఫ్, ఇతర బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే 40మంది పెన్షన్ ప్రయోజనాలు పొందకుండానే మరణించారని తెలిపారు. పెన్షన్ డబ్బులు వస్తాయనే ఆశతో పిల్లల పెళ్ళిల్లు, సొంతింటి కల తదితర కార్యాలు నిలిచిపోయాయన్నారు. దీంతో మనస్థాపానికి గురై చాలామంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని కన్నీటి పర్యాంతమయ్యారు. గడిచిన 20నెలల కాలంలో దాదాపు 9వేలమంది రిటైరయ్యారని, ప్రతీ పెన్షనుదారుడికి రూ. 80లక్షల మేర ప్రభుత్వం చెల్లింపులు జరపాల్సి ఉందని వివరించారు. ప్రతీనెల రూ. 700కోట్లు చెల్లించి బకాయిల చెల్లింపు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఉద్యోగి ఆరోగ్య భద్రత కింద నగదురహిత వైద్య సదుపాయం అందిస్తామని ప్రకటించిన హామీని సైతం అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తమకు అందవలసిన రిటైరుమెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో సత్యనారాయణ, కాచె సురేష్, రవీందర్ రావు, దామోదరరెడ్డి, నంబయ్య, మొగిలి, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, సత్యనారాయ ణమూర్తి, రాజయ్య, అనంతరెడ్డి, కళాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చల్లూర్ కొండపాకలో ఇసుక లారీల దౌర్జన్యం

## ప్రజల ప్రాణాలకు పెనుముప్పు



**వీణవంక, డిసెంబర్ 24, ( ప్రజాజ్యోతి )** వీణవంక మండల పరిధిలోని చల్లూర్, కొండపాక గ్రామాల రహదారులపై ఇసుక లారీల అడ్డగోలు వ్యవహారం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. రూల్స్‌కి అతీతంగా, ఇష్టానుసారంగా లారీలు నడుపుతూ డ్రైవర్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పగలు%-%రాత్రి తేడా లేకుండా అడ్డదిడ్డంగా రోడ్డుపై లారీలు నిలిపివేయడం, వేగం మితిమీరడం, హారన్‌లు లేకుండా దూసుకుపోవడం వంటి ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. ఎమర్జెన్సీ పరిస్థితి వస్తే అంబులెన్స్‌కి కూడా దారి లేకుండా మార్గాలుదిగ్బంధి ంచబడు తున్నాయి. ప్రజలు "ఇక ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందేనా?" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆర్టీసీ డ్రైవర్‌పై లారీ డ్రైవర్ల దురుసు ప్రవర్తన చోటుచేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ బెదిరింపులు చేసినట్టు సమాచారం. ఈ లారీలు ఎవరివి? ఎవరి అనుమతితో నడుస్తున్నాయి? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, అధికారులు పట్టించుకోనట్టుగా వ్యవహరించడం. తనిఖీలు లేకపోవడం, కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల లారీ డ్రైవర్లకు మరింత ధైర్యం పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల డిమాండ్:**

**ఇసుక లారీలపై తక్షణమే కఠిన తనిఖీలు**

**రూట్, టైమింగ్, వేగ పరిమితి కచ్చితంగా అమలు**

**నిబంధనలు ఉల్లంఘించిన లారీలపై సీజ్, జరిమానాలు**

**ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్లపై క్రిమినల్ కేసులు..**

ప్రజల క్షేమం, ప్రజల ప్రాణాలు లెక్కకానట్టుగా మారిన ఈ పరిస్థితిలో అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇది హెచ్చరిక కాదు ప్రజల ప్రాణాల ప్రశ్న అని వాపోయారు.

# నోటికొచ్చిన మాటలు మాట్లాడితే ఊరుకోం

## - రజక సంఘం రాష్ట్ర నేత నాగెల్లి సాంబయ్య

**రామగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తూ, నోటికొచ్చిన మాటలు మాట్లాడితే ఊరుకోం అని రజక సంఘం రాష్ట్ర నేత, పెద్దపల్లి జిల్లా సమన్వయ కర్త నాగెల్లి సాంబయ్య హెచ్చరించారు. ఈమేరకు బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. రామగుండం ఎమ్మెల్యే అనుచరుడిగా పేర్కొంటున్న యుగంధర్ ఇటీవల రజక సామాజిక వర్గాన్ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ నాగెల్లి సాంబయ్య, అధికార అహంకారంతో బాధ్యత లేని వ్యాఖ్యలు చేయడం సమాజంలో చిచ్చు పెట్టే చర్యగా మారుతోందని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల వల్ల తమ సామాజిక వర్గ మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉందన్న కారణంతో ఎవరిపైనైనా నోటికొచ్చినట్టు మాట్లాడుతా అంటే ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. యుగంధర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ వెంటనే వెనక్కి తీసుకుని, ఆయన చేత బేషరతుగా రజక సమాజానికి క్షమాపణ చెప్పించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమాజాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలపై రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

# నూతన సర్పంచ్ దంపతులను సన్మానించిన గౌడ సంఘం



**చొప్పదండి ,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణం కోసం గుమ్లాపూర్ సర్పంచిగా కొత్తగా ఎన్నికైన లింగాల ఆనంద్,గంగారాణి దంపతులు రు. 2,00,116 చందా ఇచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతోనే గుమ్లాపూర్ సర్పంచిగాఎన్నికయ్యానని అన్నారు. కరీంనగర్ జిల్లాలోనే గుమ్లాపూర్ గ్రామం అభివృద్ధిలో మొదటి వరుసలో ఉండటానికి కృషి చేస్తానని, తనకు ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. గుమ్లాపూర్ లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రారంభిస్తానని చెప్పారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల రాజా గౌడ్, బొడిగె రాజేశం గౌడ్, బిసవేణి ఓదెలగౌడ్, బొడిగె లస్మ గౌడ్, పెరుమండ్ల కనకయ్య గౌడ్, పికిలిక రామూర్తి గౌడ్,బుర్ర సత్యనారాయణ గౌడ్, తాళ్లపల్లి పరశు రాములు గౌడ్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, పెరుమాళ్ళ మహేష్, బుర్ర గంగయ్య,బుర్ర తిరుపతి, పెరుమాండ్ల శ్రీనివాస్, కోలపురి శ్రీనివాస్, పెరుమాండ్ల లక్ష్మణ్, కైరి సాయి గౌడ్,చిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**



స్థానిక నగరం లోని పారమిత విద్యాస ంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా యేసు క్రీస్తు జననం పై చేసిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. కొందరు విద్యార్థులు క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్) వేషధారణ లో పిల్లలకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్ , చాక్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాఇఎ ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24( ప్రజాజ్యోతి)**



కరీంనగర్ నగరంలోని హుస్సేనీపురా లోని 32 వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సుడా డైరెక్టర్ షేక్ యూసుఫ్ డివిజన్ కార్యాలయాన్నిమాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో కలిసి బుధవారం డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరిక కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఆంజనేయులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్24, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పట్టణ పెరిక (పురగిరి క్షత్రియ) కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు ఎన్నికయ్యారు. పట్టణ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కర్రె రాజేశం, ముత్తినేని మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చుంచు కనకయ్య, కోశాధికారిగా కర్రె ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిగా నరెడ్ల రమేష్, మీడియా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా కర్రె రాజు, చుంచు సురేష్, కొట్టె సత్యం, వక్కల రాజు, ఎంబడి గట్టయ్య, దొమ్మటి రాజేందర్, దొమ్మటి మల్లయ్య, కొట్టె లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులుగా కొట్టె సదానందం, చుంచు మల్లయ్య, కర్రె చంద్రయ్య, గౌరవ సలహాదారుగా కారుకూరి సుధాకర్ నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియకు పరిశీలకులుగా లగిశెట్టి చంద్రమౌళి, మంద సాయిప్రణీత్ వ్యవహరించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**వేములవాడ, డిసెంబర్, 24: ప్రజాజ్యోతి.** వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం కు సంబందించిన లడ్డు తయారీకేంద్రంలోఅగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వేములవాడ అగ్నిమాపపాకశాఖ సి. ఐ అనిల్ కుమార్ అవగాహన కల్పించరు. అగ్నిప్రమాదం,జరిగినసమయంలోభయందోళనాలకులోనుకాకుండా సమయోచితముగా తగిన జాగ్రత్తలు తీసుకొంటే ప్రమాదలను నివారించవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లోఈ ఓ రమాదేవి పాల్గొన్నారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే

**లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున పరేడ్ నిర్వహిస్తాం**

**ప్రజలకు కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే**

**విద్య, వైద్యానికి నా తొలి ప్రాధాన్యత - కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్24( ప్రజాజ్యోతి)** రాబోటయే నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. బుధవారం కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూసర్పంచ్, ఉప సర్పంచ్ అంటే పదవి కాదు ప్రజలు మీకిచ్చిన బాధ్యత మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలకు ఆపదొస్తే, కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదేనన్నారు. డాక్టర్లు, అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలని, గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుండాలన్నారు. బీజేపీ గ్రామ సర్పంచ్ అంటే ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకునేలా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో మొదట చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా ఇయ్యలేదని, రాబోయే కాలంలో నిధులిస్తుందనే నమ్మకం కూడా లేదన్నారు. పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గెలిచిన వాళ్లంతా కాంగ్రెసోళ్లేనని గంప కింద కమ్మేస్తోందన్నారు.ఇకపై బీజేపీ సర్పంచులున్న 108 గ్రామాల అభివృద్ధికి నా మొదటి ప్రాధాన్యత నిస్తానన్నారు.ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఆయా గ్రామాలను తీర్చిదిద్దుతానని ఎంపీ లాడ్స్ తోపాటు సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తానన్నారు. ప్రతి గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నానన్నారు. ప్రతి గ్రామంలో విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అతి త్వరలో 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తానని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని పరికరాలను కూడా కరీంనగర్, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేశానని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఎలక్షన్ కోడ్ రాక ముందే నిధులు రిలీజ్ చేయాలి. ఆ తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడలు వంచి పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతామన్నారు. సర్కార్ మెడలు వంచి నిధులు తీసుకొచ్చే బాధ్యతను రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుందన్నారు.

## గోపా స్వర్ణోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

**-జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్24, (ప్రజాజ్యోతి):** బి గౌడ అధికారులు మరియు వృత్తి నిపుణుల సంఘం స్థాపించి 50యేళ్ళు పూర్తయిన సందర్భంగా, ఈనెల 26న హైదరాబాద్‌లో జరగనున్న స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని గోపా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా గౌడ సామాజిక వర్గానికి చెందిన పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే గోపా ప్రధాన లక్ష్యమని అన్నారు. ఐదు దశాబ్దాలుగా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తూ, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో కులబంధువులు, విద్యావంతులు, వృత్తి నిపుణులు హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు హాజరై స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గోపా ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి దేవేందర్ గౌడ్, గౌరవ సలహాదారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలసాని స్వామి గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, పర్కల దేవేందర్ గౌడ్, మెంటపోతుల రాజయ్య గౌడ్, బొంగోని సదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే సాహు అంబేద్కర్ వార్షిక మహెూత్సవాన్ని విజయవంతం చేయాలి

**తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న**



**ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), డిసెంబరు 23:** సామాజిక మార్పు, సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు ఫూలే, రాజర్షి షాహు మహారాజ్, డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఫూలే%-%సాహు%-%అంబేద్కర్ వార్షిక మహెూత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న పిలుపునిచ్చారు.డిసెంబర్ 24, 25 తేదీల్లో సిరొంచా పట్టణంలో జరిగే ఈ మహెూత్సవం సామాజిక మార్పు దినోత్సవం సందర్భంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుల బోధనలు, సామాజిక న్యాయం, రైతు కార్మికబహుజన సమస్యలపై చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఫూలే సాహుఅంబేద్కర్ చూపిన మార్గం నేటి సమాజానికి మరింత అవసరమైందని, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, అసమానతలు, వివక్షపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ముడిమడుగుల మల్లన్న పేర్కొన్నారు. ఈ మహెూత్సవం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహనీయుల ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

**మెరుగైన దిగుబడి.. అధిక ఆదాయం -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం**

**సాగు ముందుకు వచ్చిన రైతులు**



**రాజన్న సిరిసిల్లడిసెంబర్ 24( ప్రజా జ్యోతి )**
ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి.. ఆదాయం వస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు సాగుకు ముందుకు.అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు రాణించాలి

**రాజకీయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్**



**ముస్తాబాద్, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి )**
:బేడ బుడగ జంగాల సమాజం అనాదిగా అన్యా యాలు, అణచివేతకు గురైందని, కానీ ప్రస్తుత సమాజంలో సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు ముందుండి రాణించాల్సిన అవసరం ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా సుమారు 50 మంది బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పోటీ చేసిన సందర్భంగా, గెలుపు ఓటమి తేడా లేకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్, హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎన్నికల్లో పోటీలో నిలిచిన 50 మంది బేడ బుడగ జంగాల అభ్యర్థులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డొక్క రాజేష్ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఎన్నికల బరిలో నిలవడంఅభినం దనీయమన్నారు. గెలిచినా, ఓడినా నిరుత్సాహపడకుండా ప్రజాసేవ దిశగా ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా బేడ బుడగ జంగాల సమాజానికి అవకాశం వచ్చిన ప్రతిచోట అభ్యర్థులు పోటీ చేయాలని, వారిని గెలిపించేందుకు కులస్తులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వం బేడ బుడగ జంగాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుని, అన్ని రంగాల్లో సముచిత న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విభూది హన్మంతు, అనరాశి జలంధర్, చింతల రంగయ్య, వానరాశి అశోక్, చింతం శంకర్, చింతం పోశెట్టి, కడమంచి శేఖర్, మ్యాకల మహేష్, విభూది రవి, అనరాశి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కోనరావుపేట: డిసెంబర్.24(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్లిం కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్ నాయకులు సయ్యద్ ఇమామ్,మెట్టు,జాఫర్ మూలన సుమారు 100 మంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.. ఇందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**ముస్తాబాద్, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండలంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మడలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ సిరిసిల్ల ఉపాధ్యక్షులు ఆరుట్ల మహేష్, నాలుగో వార్డు సభ్యులు రంజాన్ నరేష్, రజక సంఘం నాయకులు మరియు స్థానిక భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ మడలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగిందని పాల్గొన్న నాయకులు తెలిపారు.

## రైతులు సంఘటితంగా ఏకం కావాలి

**మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ**

**వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24( ప్రజాజ్యోతి)**
రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు.కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభం చేశారు. డప్పు చప్పట్లతో వేల తాళాలతో ఆహ్వానం పలికారు. కిసాన్ గ్రామీణ ప్రారంభం ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు సీడ్స్ డైరీ ఆర్గానిక్ స్టోర్స్ ను కూడా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు తమ భూములను భూసార పరిచయం చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త కొత్త ఆవిష్కరణ లను రైతులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరికరణ జరుగుతుందని గ్రామ గ్రామాలు కూడా స్వావలంబవన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు. కిసాన్ జాగరణ అధ్యక్షులు ఈ కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుందని తెలిపారు. అధిక పంటలు పండించుకునేందుకు రైతులు చైతన్యపరిచే లక్ష్యమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు గ్రామీణ ప్రజల ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్థితుల ఏవిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మేజర్ డాక్టర్ రాజేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు,అనేకమంది రైతు నాయకులు ఎంపీ ఓ అధ్యక్షులు పిఏసిఎస్ అధ్యక్షులు వివిధ సంఘాల అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో విజయం సాధించిన సర్పంచులకు సన్మానం

### గెలిచిన సర్పంచులకు బిఆర్ఎస్ నాయకుల సన్మానం







**ముత్తారం డిసెంబర్ ,24(ప్రజా జ్యోతి)** బుధవారం మండలంలో మరియు మండల కేంద్రంలో నూతనంగాబి ఆర్ ఎస్ సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేపట్టిన సర్పంచ్ సుదాడి రవీందర్ రావు ను, ఓడెడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ని,లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,ఖమ్మంపెల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ను బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, నిమ్మతి రమేష్,అడ్దూరి భాస్కర్,నరెడ్ల రమేష్,జంగ వెంకటరెడ్డి, నీరటి రవి,ఊట్ల శ్రీను, లక్కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**మహాత్మా గాంధీ పేరును తొలగించద్దు.**

**గాదె ఇన్నయ్య అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి.**

**సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24( ప్రజాజ్యోతి)** ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును కేంద్రం తొలగించడం సరికాదని, మహ్మాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అలాగే కొనసాగించాలని,బడుగు బలహీన వర్గాలకు ఊతమిచ్చే చట్టాన్నిమార్పు చేయడం తగదని,చట్టంలో చేసిన మార్పులను సవరించాలని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి, న్యాలపట్ల రాజులతో కలిసి బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని పేదలకు వరప్రసాదమైన ఉపాధి హామీ చట్టంలో చేసిన మార్పుల కారణంగా వ్యవసాయ కార్మికులు, కూలీల బతుకులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ పేరుతో వందల మంది మావోస్టులను చంపుతున్న కేంద్రం మోడ్రన్ టెక్నాలజీ సాయంతో నిర్బందం కొనసాగిస్తుందన్నారు. అనాథ పిల్లల కోసం ఆశ్రమాన్ని నడుపుతున్న గాదె ఇన్నయ్యను ఎన్ఐఏ అరెస్టు చేయడాన్ని దుర్మార్గపు చర్యగా బావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రశ్నించే గొంతులను అణచి వేయడం దారుణమన్నారు. ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్నయ్య అరెస్టుపై స్పందించాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల ఉత్సవాలలో బాగంగా జనవరి 18న ఖమ్మం పట్టణంలో నిర్వహించే ముగింపు సభను విజయవంతం చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన వందేళ్లలో పేదల పక్షాన నిలబడి ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు దేశంలోని కవులు, కళాకారులు, మేధావులు, జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. లక్షల సంఖ్యలో ప్రజలు హాజరై ముగింపు సభలను విజయవంతం చేయాలని వెంకటరెడ్డి కోరారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జీఎం దంపతులకు ఆత్మీయ వీడ్కోలు



**రామగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు దంపతులకు బుధవారం స్థానిక సేవా భవన్లో సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణతో పాటు సేవా సభ్యులు జి.ఎం దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. జీఎం నరేంద్ర సుధాకర రావు సంస్థ అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి విశేష సేవలందించారని, సేవా అధ్యక్షురాలిగా అలివేణి సుధాకర రావు మహిళా సాధికారత, సేవా కార్యక్రమాల విస్తరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ రాజేశం, సేవా సభ్యులు మల్లేశ్వరి, సుజాత, రాణి, స్వర్ణలత, సుధ, అశ్విని, అస్మా తదితరులు పాల్గొని జి.ఎం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో పీహెచ్సీ వారీగా సాధించిన ప్రగతి, పీహెచ్సీ వారీగా కాన్పులు తదితర వివరాలపై సమీక్షించారు. ప్రసవాలు, ఆరోగ్య మహిళ, ఎన్ఆర్సి, ఆర్బిఎస్కె,108సేవలు, ఆరోగ్యశ్రీ, ఐ, డెంటల్ ఎగ్జామినేషన్, లెప్రసీ సర్వే, టీబీ, ఇమ్యూనైజేషన్ క్యాలెండర్, బూస్టర్ డోస్, గర్భిణీల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడంపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీసం 80శాతం డెలివరీలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరిగేలా చూడాలని, గర్భిణీలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యేంత వరకు ఆరోగ్య పరిరక్షణపై ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆర్ బి ఎస్ కే పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన సంఖ్యలో విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని, పనితీరు మెరుగు పరచుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గర్భిణి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలని అన్నారు. నాణ్యమైన సేవలందిస్తూ ప్రభుత్వ దవాఖాన పని తీరు పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. పలు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతుండటంపై వైద్యాధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మందుల కొరత రాకుండా చూడాలన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో డెంటల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నామని పాఠశాలల్లో, పంచాయితీల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న ఆంబులెన్స్లను డ్రైవర్లు లేరనే కారణంతో ఖాళీగా ఉంచొద్దని.. అవసరమైన సిబ్బంది ఉన్నచోట సర్దుబాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వారికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలన్నారు. లిప్రైవేట్ ఆస్పత్రుల నుంచి ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు.ప్రభుత్వం అందించే మందుల కోసం రాష్ట్రంలోనే మన జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇందుకు సిబ్బందిని అభినందించారు.అనంతరం క్రిస్మస్ ను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటరమణ, అదనపు డీఎంహెచ్వో సుధా, డిప్యూటీ డిఎంహెచ్వోలు చందు నాయక్, రాజగోపాల్, ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, జిజిహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ల కొత్త జీఓను వెంటనే సవరించాలి

**రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలి**

**టియుడబ్ల్యూజే రాష్ట్ర నేత శంకర్**

**గోదావరిఖని , డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)** కొత్త అక్రిడేషన్ కార్డుల జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను సవరించాలని,లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(హెచ్-143, ఐజేయు) యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ హెచ్చరించారు.జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం,విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీవో రూపకల్పన చేసినట్లు కనిపిస్తోందని ఆక్షేపించారు.తెలంగాణ సాధనలో భాగస్వాములైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడేషన్ కార్డ్స్ జారీ చేశారని గుర్తు చేశారు.2సంవత్సరాలు జాప్యం తర్వాత తీసుకొచ్చిన కొత్త నిబంధన వల్ల సుమారుగా పదివేల అక్రిడేషన్లకు కోత విధించే విధంగా కుట్ర జరుగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.డెస్క్ జర్నలిస్టులను వేరు చేయడం సరికాదని,అక్రిడిటేషన్ కార్డు,మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించవద్దని,అందరికీ ఒకేలా ప్రయోజనం కలిగే విధంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు.మండల స్థాయిలో లక్ష జనాభా పై ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని,ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు,నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం,మీడియా అకాడమీ ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా నూతన జీఓను సవరించాలని శంకర్ డిమాండ్ చేశారు.ఈ విషయం పై రాష్ట్ర వ్యాప్తంగా 27న కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు,ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.జర్నలిస్టుల ప్రాథమిక హక్కుకు సంబంధించిన విషయంలో కొత్త జీవో తో జరుగనున్న అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ కూడా వ్యతిరేకించాలని కోరారు.కొత్త జీవో సవరించే విషయంలో జాప్యం జరిగితే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని శంకర్ హెచ్చరించారు.

# డిసెంబర్ 30న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ,డిసెంబర్ -24:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 30న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్. 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర, నాణ్యతను పరిశీలించాలి**

**జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి, డిసెంబర్ -24:** వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురైన సమస్యలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకువెళ్లాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు.వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని సూచించారు.ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని,వినియోగదారుల న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కే ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ, పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్ , స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ ఆర్ పట్టాలను కాలరాస్తున్న రామగుండం ఎమ్మెల్యే

**హెచ్ ఆర్ సి,డీజీపీ కి ఫిర్యాదు చేస్తాం**

**అధికార పార్టీ కార్యకర్తల్లా పోలీసులు**

**కూల్చిన చోటనే పునర్మించాలి**

**బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్**



**గోదావరిఖని , డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ ఆర్ పంపిణీ చేసిన పట్టాలను ప్రస్తుత ఎమ్మెల్యే కాలరాస్తున్నారని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ళ మహేష్,రామగుండం నియోజకవర్గ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ ఆరోపించారు .బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రామగుండం ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో వై ఎస్ ఆర్ ఇచ్చిన పట్టాలలో కార్పొరేషన్ అనుమతులతో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇది పూర్తి చట్టవిరుద్ధమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా కూల్చిన నిర్మాణాలకు తాము అండగా ఉంటామని,బాధితులకు నష్టపరిహారం చెల్లించేవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో సిరి శెట్టి మల్లేష్ కు సంబంధించిన షాపును కార్పొరేషన్ అధికారులు అనుమతి లేని కొంతభాగం కూల్చివేశారని,మిగిలిన షాపుకు అనుమతులు ఉన్నాయని కూల్చి వేయమని చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు మిగిలిన షాప్ ను కూల్చి వేస్తామని బెదిరింపులకు గురి చేశారని,పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు.నంబర్ ప్లేట్ లేని జె సి బి పోలీసులు ఎందుకు సీజ్ చేయలేదని,బెదిరింపులకు గురి చేసిన నాయకుడిని అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు.ఈ విషయాన్ని తాము విడిచిపెట్టబోమని నేషనల్ హెచ్.ఆర్.సికి డీజీపీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ప్రధానమంత్రి,విపక్ష నేత రాహుల్ గాంధీకి పోస్టల్ ఉద్యమం చేపడుతామని, ఇందుకోసం ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.సోమవారం మహిళలు తమ ఇంటి వద్దనే ఉండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని,బాధితులకు అండగా నిలవాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో పార్టీ నాయకులు హనుమంతు గౌడ్,సల్వా లక్ష్మీ నర్సయ్య , జక్కుల నరహరి,పిడుగు కృష్ణ అయిత పవన్ కుమార్, మచ్చ విశ్వాస్,బుంగ మహేష్,నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నర్సయ్యకు ఆర్థిక సహాయం



**కొనరావుపేట:డిసెంబర్.24(ప్రజా జ్యోతి)కొనరావు** పేట మండలం మల్కాపేట గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సయ్య అనారోగ్య కారణంగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ న్యాయవాది జవ్వాజి ప్రసాద్ గౌడ్ నర్సయ్యకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాకాల అంజయ్య గౌడ్, సదుపెల్లి సత్యం, పాకాల శ్రీకాంత్, ఎదురుగట్ల తిరుపతి, జిల్లా సతీష్, సింగిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న రామానుజ జీయర్ స్వామి



**జమ్మికుంట, డిసెంబరు24 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ను శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి బుధవారం దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం వంశీధరచార్యులు మడికొండ నవీన్ శర్మ స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వారు విచ్చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్మాణాధికారి, ఆలయ చైర్మన్ ధర్మకర్తలు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతటి అన్నయ్య గౌడ్‌కు మంత్రుల పరామర్శ



**సుల్తానాబాద్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నయ్య గౌడ్ నివాసానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రులు, అన్నయ్య గౌడ్‌కు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాయలింగు గౌడ్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ బీజేపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, దన్నాయక్ దామోదర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నేతలు గాజుల రాజమల్లు, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు , క్యాదాసి చంద్రమౌళి, కల్వల శ్రీనివాస్, న్యాతరి శ్రీనివాస్, పల్ల సురేష్, నన్ను దన్ నాయక్ శ్రీనివాసరావు, , అబ్బయ్య గౌడ్, చంద్రయ్య గౌడ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), డిసెంబర్ 24 :** స్థానిక ట్రినిటీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ తాత, దేవదూతల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించడంతో సందడి నెలకొంది. వేడుకల్లో భాగంగా యేసుక్రీస్తు జనన ఘట్టాలను వివరించే నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, యేసుక్రీస్తు మానవాళికి అందించిన ప్రేమ, త్యాగం, శాంతి సందేశాలను విద్యార్థులు అవలంబించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించిన పండుగలను పాఠశాలల్లో జరుపుకోవడం వల్ల మత సామరస్యం, జాతీయ సమైక్యత పెరుగుతాయని అన్నారు. విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

## స్లాట్ బుకింగ్‌లో సరైన పరిమాణాన్ని నమోదు చేసుకోవాలి

చొప్పదండి, డిసెంబర్ 24( ప్రజా జ్యోతి):
కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ)ఆదేశాల మేరకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ పరిమాణానికి సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేసినట్లు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎల్.రాజేశ్వరి బుధవారం తెలిపారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల నుండి బుక్ చేసిన స్లాట్‌లకు, రైతులు బుక్ చేసిన పరిమాణానికి గరిష్టంగా అదనంగా 5 క్వింటాళ్ల వరకు మాత్రమే పత్తిని విక్రయించడానికి అనుమతి ఉంటుందని, దీనికి మించి పత్తిని తీసుకోబడదని పేర్కొన్నారు. ఈ నిబంధన బుధవారం అర్ధరాత్రి నుండి అమల్లోకి వచ్చిందని, రైతులు ఈ విషయాన్ని గమనించి స్లాట్ బుకింగ్ సమయంలో సరైన పరిమాణాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, యేసుక్రీస్తు మానవాళికి అందించిన ప్రేమ, త్యాగం, శాంతి సందేశాలను విద్యార్థులు అవలంబించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించిన పండుగలను పాఠశాలల్లో జరుపుకోవడం వల్ల మత సామరస్యం, జాతీయ సమైక్యత పెరుగుతాయని అన్నారు. విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

## జవహర్ నవోదయ విద్యార్థుల ప్రతిభ





**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యార్థులు 2025 - 2026 లో వివిధ క్రీడలలో తమ ప్రతిభను కనబరిచారు. చదువుతోపాటు ఆటల పోటీల్లో కూడా రాణిసు న్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నిర్వహించిన ఎస్జీఎఫ్ పోటీల్లో శ్రీహర్షిని (10 వ తరగతి) ట్రిపుల్ జంపులో పదవ స్థానాన్ని సాధించింది. కాగా మరో విద్యార్థి సాక్షి (10వ తరగతి) మహారాష్ట్రలోని కొల్లాపూర్ లో, కన్యాకుమారిలో యోగ పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన క్రీడా ఉపాధ్యాయులు రాధిక, వేణుగోపాల్ లను ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి అభినందించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రామగుండం ఉత్తమ ర్యాంక్ సాధించాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ




**గోదావరిఖని , డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)**
స్వచ్ఛ సర్వేక్షణ్-2025 లో రామగుండం కార్పొరేషన్ ఉత్తమ ర్యాంక్ సాధించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఆకాశించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ %-%2025 మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో కనీసం రోజుకు ఒక సారి,వ్యాపార ప్రాంతాల్లో రెండు సార్లు ఊడ్చి శుభ్రం చేయాలని సూచించారు. తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా వేయడానికి రెండు బిన్లు,వాణిజ్య ప్రాంతాల్లో ప్రమాదకార చెత్త కోసం 3వబిన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్ వారీ సానిటేషన్ ప్లాన్,రూట్ మ్యాప్ తో పాటు సిటీ సానిటేషన్ ప్లాన్ కూడా రూపొందించాలని,స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 12,500 మార్కుల్లో మెజారిటీ మార్కులు 10,500 మార్కులు సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ కే కేటాయించారని,సేవా లోపాలు తలెత్తకుండా సిబ్బంది పని చేయాలని కోరారు. ఇంటి వద్దనే తడి చెత్త,పొడి చెత్త వేరు చేయడంతో పాటు సేకరించిన చెత్తను రీ సైకిలింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,డి ఇ లు శాంతి స్వరూప్, షాభాజ్,ఎ ఇ లు జమీల్,మీర్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,సంపత్,వార్డు అధికారులు,వార్డు అసిస్టెంట్ లు,జవాన్లు పాల్గొన్నారు.

# రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి



**తిమ్మాపూర్ డిసెంబర్ 24( ప్రజాజ్యోతి )**
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలం లోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య-కృష్ణకిషోర్ లను కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర్ణకంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు,వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, లకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ధైర్యం గా ప్రజలకు సేవ లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్,గుంటుక రాజ్ కుమార్,మారం శివ,వెంకటేష్, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొందుతూ వ్యక్తి మృతి న్యాయం చేయాలంటూ బంధువులు నిరసన



**జమ్మికుంట, డిసెంబర్24 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంటలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లికి చెందిన చిట్ల సంజీవ్(53) ఈ నెల 8న జమ్మికుంట నుంచి చిన్నకోమటిపల్లి కి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఇల్లందకుంట వద్ద గడ్డి కట్టల తో ఉన్న ట్రాక్టరు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున సంజీవ్ ప్రాణాలు విడిచారు... దింతో మృతిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తమకు న్యాయం చేయాలంటూ ట్రాక్టర్ యాజమాని పై నిరసన వ్యక్తం చేశారు. దింతో భారీ సంఖ్యలో పోలీసులు శాంతి భద్రతల దృష్ట్యా గొడవలు తలెత్తకుండా భద్రత చర్యలు చేపట్టారు. అనంతరం ఇరు వర్గాల పెద్దలు శాంతి చర్చలు చేపట్టారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన సుద్దాల సర్పంచ్ కుంటెల్లి నాగరాజు



**కోనరావుపేట: డిసెంబర్.24(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నీ దళిత వాడలోత్రాగే నీటికి గత కొంత కాలంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని గ్రామం లో ఉన్న వాటర్ ప్లాంట్ కు ఒక కిలోమీటర్ దూరం ఉండటం తో వృద్దులకు, మహిళలకు ఇబ్బంది గ ఉందని గ్రహించిన కుంటెల్లి నాగరాజు వాటర్ ప్లంట్ ను తన స్వంత డబ్బు తో నిర్మాణం చేపిస్తాను అని మాట ఇచ్చి ఈ రోజు లక్ష యాభై వేల రూపాయలతో నూతన ప్లాంట్ సామాగ్రి తీసుకొచ్చి స్థల పరిశీలన చేశారు అక్కడున్న గ్రామ పెద్దల సలహా, సూచన మేరకు పని ప్రారంబి%శీ%చరు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుంటెల్లి నాగరాజు , ఉపసర్పంచ్ శ్రీరామోజు సాయి,వార్డు సభ్యులు వంగాల ప్రణీత, వడ్లురి జనవ్వ, ఎరవెల్లి విజయ్, కుంటెల్లి జమున, బుర్ర రమేష్, ఉప్పుల మమత, బాధవేణి కనుకులు, నీరటి వంశీ, మాసం బాబు సెక్రటరీ అభిలాష్,మాజీ ఏంపిటిసి కాశవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు....

# లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌పై రాష్ట్ర పరిశీలకురాలి తనిఖీ



**సుల్తానాబాద్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
ఈ నెల 18 నుంచి 31 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పరిశీలకురాలు, మానిటరింగ్ అధికారి డాక్టర్ సుజాత సూచించారు. శుక్రవారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లిని సందర్శించి, కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఐతరాజపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో లెప్రసి కేసుల గుర్తింపులో నిర్లక్ష్యం లేకుండా వ్యవస్థబద్ధంగా పని చేయాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లిలో ప్రోగ్రాం అధికారులు, జిల్లా పారామెడికల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర పరిశీలకురాలు పలు కీలక సూచనలు చేశారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యాలను పూర్తిగా నివారించవచ్చని, అందుకే ఇంటింటి సర్వే అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. భారతదేశాన్ని కుష్టు రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంతో మార్చి 31, 2027 నాటికి వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. శరీరంపై మొద్దుబారిన మచ్చలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆశా కార్యకర్తలు లేదా ఆరోగ్య సిబ్బందికి చూపించాలని సూచించారు. అలాగే అనుమానితులు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఉచితంగా మందులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, లెప్రసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇతర ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, గర్రెపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్, డీపీఎంఓలు బి.దేవి సింగ్, కె.రమేష్, ఐతరాజపల్లి ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సంతోష్ కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు రాణించాలి

**రాజకీయంగా అభివృద్ధి సాధించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్.**

**ఎన్నికల బరిలో నిలిచిన బేడ బుడగ జంగాల అభ్యర్థులకు ఆత్మీయ సన్మానం**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)
బేడ బుడగ జంగాలు అనాదిగా అణిచివేతకు గురయ్యాయని, ప్రస్తుత సమాజంలో సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు ముందుండి రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో సుమారు 50 మంది బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పోటీ చేయగా గెలిచినా, ఓడిన అనే తారతమ్యం లేకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్కా రాజేష్, హనుమంతు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్నికల్లో పోటీలో నిలిచిన 50 మంది బేడ బుడగ జంగాల అభ్యర్థులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం డొక్క రాజేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి బేడ బుడగ జంగాలకు చెందిన కులస్తులు సుమారు 50 మంది ఎన్నికల పోటీలో ఉత్సాహంగా నిలిచారని అన్నారు. గెలిచిన, ఓడినప్పటికీ ఉత్సాహంగా ఎన్నికల్లో బరిలో నిలవడం పట్ల వారిని అభినందించారు. ఇదే విధంగా రానున్న ఎన్నికల్లో సైతం బేడ బుడగ జంగాలు అవకాశం వచ్చిన చోట బరిలో నిలవాలని, బరిలో నిలిచిన బేడ బుడగ జంగాల అభ్యర్థులను గెలిపించడం కోసం తోటి బేడ బుడగ జంగాల కులస్తులు ముందుండి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కూడా బేడ బుడగ జంగాల అభ్యున్నతికి కృషి చేయాలని, అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలకు సముచిత న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభూది హన్మంతు, అనరాశి జలంధర్, చింతల రంగయ్య, వానరాశి అశోక్, చింతం శంకర్, చింతం పోశెట్టి, కడమంచి శేఖర్, మ్యాకల మహేష్, విభూది రవి, అనరాశి రమేష్ తదితరులున్నారు.

# రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు పట్ల సంబరాలు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట. పోచంపల్లి. గ్రామా లకుబీటీ రోడ్ల నిర్మాణానికి రూపాయలు 95 లక్షలు మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ సహకారంతో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 95 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు పట్ల. సర్పంచ్ పోచల శైలజ సదానందంలో ఆధ్వర్యంలో. బుధవారం రోజున గ్రామస్తులు. బాణాసంచ పేర్చి స్వీట్లు పంపిణీ చేసి. సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం లతోపాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# శంభునిపల్లి సర్పంచ్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**గ్రామా అభివృద్ధి లో సర్పంచ్ పాత్ర కీలకం**

**కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు**



**జమ్మికుంట, డిసెంబర్24 ( ప్రజాజ్యోతి ):**
గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచుల పాత్ర కీలకమని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు.. బుధవారం జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన రాసపల్లి కోమల - సదానందం దంపతులను మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు - స్వప్న దంపతులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శంభునిపల్లి గ్రామ ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాల పాటు గ్రామాన్ని గొప్పగా అభివృద్ధి పథంలో నడిపించి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని వారు కోరారు..

# మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ



**రామగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన వేగోలపు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించి, సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్యతో పాటు, కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుని కుటుంబాన్ని ఓదార్చారు.

# రాజాం కుటుంబాన్ని పరామర్శ

## మంత్రి వివేక్ వెంకటస్వామి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 24:**
పెద్దపల్లి జిల్లా తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన రాజాం ఇటీవల మృతిపై కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి సంతాపం వ్యక్తం చేశారు. కోలా అనిల్ కాక కుటుంబ వీరాభిమాని తాత అయిన రాజాం మృతి వార్త తెలిసిన వెంటనే మంత్రి వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి రాజాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అనుకోని ఈ విషాద ఘటనలో కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. రాజాం మృతి పట్ల గ్రామస్తులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా జర్నలిస్టు కంది నాగరాజు జన్మదిన వేడుకలు



ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి),డిసెంబర్ 24: జర్నలిజంతో పాటు సామాజిక సేవలోనూ ముందుండే వ్యక్తిగా బతుకమ్మ టీవీ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కంది నాగరాజు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్వల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం కంది నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజుతో కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అనచబడిన ప్రజల గొంతుక. సత్యమే వజయతే పుస్తకాన్ని బహుకరించారుఅనంతరం డా, దుర్గం నగేష్ మాట్లాడుతూ.. కంది నాగరాజు కేవలం వార్తలు సేకరించే జర్నలిస్టే కాకుండా, ప్రజల సమస్యలను ప్రభుత్వ ద్రృష్టికి తీసుకెళ్లే ప్రజాపక్షపాతి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. జర్నలిజం రంగంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.సమతా గ్రంథాలయ చైర్మన్ ప్రమీల మాట్లాడుతూ.. జర్నలిస్టుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నాగరాజు సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు , జిమిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్, గూడూరు లవన్‌కుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొని కంది నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దిక్కుతోచని వృద్ధులకు అండగా జిల్లా యంత్రాంగం

**ఇద్దరు వృద్ధ మహిళలను అమ్మానాన్న ఆశ్రమానికి తరలింపు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 24: దిక్కుతోచని స్థితిలో రోడ్డుపై జీవనం సాగిస్తున్న వృద్ధ మహిళలకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం మానవతా హృదయంతో అండగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని బి. పవరాజ్ బస్టాండ్ వద్ద ఒక వయోవ ృద్ధురాలు భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తోందన్న సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు అక్కడికి చేరుకున్నారు.ఆ వృద్ధురాలి వివరాలు తెలుసుకోగా, ఇద్దరు కూతుర్లు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో తాను ఈ దుస్థితికి చేరుకున్నట్లు ఆమె వెల్లడించింది. దీనిపై వెంటనే స్పందించిన శిశు సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర?లత ఆమెను హైదరాబాద్ సమీపంలోని చౌటుప్పల్‌లో ఉన్న అమ్మానాన్న ఆశ్రమానికి తరలించారు.అలాగే గత నెల రోజుల క్రితం పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామంలో ఇదే పరిస్థితిలో ఉన్న 80 సంవత్సరాల వృద్ధురాలిని గుర్తించిన అధికారులు, ఆమెను ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆరోగ్యం మెరుగుపడిన అనంతరం బుధవారం ఇద్దరు వృద్ధ మహిళలను కలిసి హైదరాబాద్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.దిక్కుతోచని వృద్ధులకు భరోసా కల్పిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ చర్యపై స్థానికులు అభినందనలు తెలిపారు. వృద్ధుల సంరక్షణకు ప్రభుత్వ శాఖలు, అధికారులు ఇలాగే ముందుండాలని పలువురు కోరారు.

# మల్లేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తాం

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి**



గోదావరిఖని , డిసెంబర్ 24(ప్రజా జ్యోతి) సిరిశెట్టి జయసుధ,మల్లేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి భరోసా ఇచ్చారు.బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని దీక్షా శిబిరాన్ని సందర్శించారు.మల్లేష్ కుటుంబానికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు అనధికార నిర?యాలతో రామగుండం పేరు ప్రతిష్టలు మసకబారాయని,రౌడీ రాజ్యం చేస్తూ ప్రజా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే తన అనుచరులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పేద ప్రజల ఇల్లు కూల్చి అభివృద్ధి చేస్తున్నామని,కొంతమంది జీతగాళ్లతో ఎమ్మెల్యే ప్రజలను,నాయకులను,ప్రతిపక్ష పార్టీలను తిట్టిపోయడం ప్రజా పాలన కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిరి శెట్టి మల్లేశం కుటుంబానికి అన్ని విధాల అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మించుకున్న ఇంటిని కొంతమంది ప్రజా కంటక నాయకులు ఓర్వలేకనే అక్రమంగా కూల్చివేశారని ఆరోపించారు.సంబంధిత నాయకులు,అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇల్లు కూల్చివేసి ఎమ్మెల్యే మాత్రం విలాసాలకు వెళ్లడం మూడు రోజులు గడుస్తున్నా బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోవడం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందన్నారు.దీనికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యేనే వహించి న్యాయం చేసేంతవరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని హరీష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రత్నాకర్,బొబ్బిలి సతీష్,బక్కీ కిషన్,రమణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కృష్ణ?స్వామి,బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ?,సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్,శ్రీ హరి,బోల్ల పోషం,నీలం భిక్షపతి,నడిపల్లి సాయి,ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్,యువరాజ్ నేత,ఉదయ్ ,శ్రీనివాస్ రావు,బొడ్డుపల్లి రాజు,మోబిన్,కొండ సురేష్,పోయిల రవి,అనిల్,రాజు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

**రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ – 24 (ప్రజాజ్యోతి) ల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ?, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం కార్యాలయం ఎదుట భాజపా ధర్నా



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) మున్సిపల్ భగీరథ త్రాగునీటి సరఫరా నిలిచిపోవడాన్ని నిరసిస్తూ బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణ ప్రజల సమస్యలపై మున్సిపల్ పాలకుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్లలో మంచినీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోందని ఇది సహజ సమస్య కాదని ఇది పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు పన్నులు కట్టే ప్రజలకు కనీసంగా తాగునీరు ఇవ్వలేని మున్సిపాలిటీకి పాలన చేసే నైతిక హక్కు లేదని తెలియచేసారు వెంటనే మున్సిపల్ భగీరథ త్రాగునీటి సరఫరాను అంతరాయం లేకుండా పునరుద్ధరించాలన్నారు అలాగే పట్టణంలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారుఇది రాజకీయ పోరాటం కాదు ఇది ప్రజల జీవన హక్కుల కోసం చేస్తున్న ఉద్యమన్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి మరింత బలమైన ఉద్యమాలకు దిగుతుందని హెచ్చరించారు సిరిసిల్ల ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీజేపీ నిశ్శబ్దంగా కూర్చోదని పోరాటం కొనసాగుతుందన్నారు మునిసిపల్ కమిషనర్ ప్రత్యక్ష హామీతో రెండు రోజుల్లో పూర్తి సమస్యలు తీర్చుతామని పక్క హామీతో ఇట్టి ధర్నాను విరమించడం జరిగిందన్నారు మున్సిపల్ పాలకులకు గట్టి హెచ్చరిక ఇస్తూ సిరిసిల్ల ప్రజల తరపున పోరాటం కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ స్పష్టం చేసిందిఇంకా ఈ కార్యక్రమంలో మ్యాన రాంప్రసాద్,మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, మోర శ్రీహరి, పల్లికొండ నరసయ్య కాంభోజ శ్రీధర్ అంకారపు రాజు ,చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, కొడం రవి, సూరం వినయ్ సిద్ధి దేవరాజు ఇంజపురి మురళి కృష్ణ? గాలి శ్రీనివాస్ ఊరగొండ రాజు కొండ ప్రతాప్.రమేష్, సుంకరి బాలకిషన్ బండారి వెంకటేశ్వర్లు జంప రాజు, దేవరాజు, వరా?ల శేఖర్ బాబు వెలిశాల అభి రామారావు కనుకయ్య మహిళా నాయకురాలు ృ,వేముల వైశాలి కమటం మంజుల మల్లీశ్వరి లత వనిత తదితరులు పాల్గొన్నారు

# మచ్చుపేటలో 108 అంబులెన్స్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మండల ప్రజలకు అత్యవసర వైద్యం - అందించడమే లక్ష్యంగా 108 సదుపాయం**



**ముత్తారం డిసెంబర్,24 (ప్రజాజ్యోతి)**
మండల ప్రజలకు వేగవంతమైన అత్యవసర వైద్య సహాయం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం108 అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతుందని బుధవారం మచ్చుపేటలో,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాలు, అకస్మాత్తు అనారోగ్యాలు, గర్భిణీ స్త్రీల అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఆధునిక సాంకేతికతతో కూడిన అంబులెన్సులు, శిక్షణ పొందిన సిబ్బందితో 108 సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం తక్షణ వైద్య సేవలు అందేలా ఈ వ్యవస్థను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వేణు ఆర్డీవో సురేష్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి డిఎంహెచ్వో ప్రమోద్ కుమార్ ముత్తారం ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్రావు,సంబంధిత శాఖాధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాజీ జెడ్పిటిసి సభ్యుడు నాగినేని జగన్ మోహన్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, డైరెక్టర్లు బుచ్చం రావు మచ్చుపేట సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష్మణ్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ముత్తారం మాజీ సర్పంచ్ రజిత రఫీ డాక్టర్ చారి, మచ్చుపేట ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ పాల్గొన్నారు 108 సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మంత్రి ప్రజలను కోరారు. అనంతరం మచ్చుపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుండె రాజేశం చనిపోగా ఆయన విగ్రహవిష్కరణలో పాల్గొని దుండె రావేశం విగ్రహనికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి విగ్రహ ఆవిష్కరణ చేశారు..

# మద్యం సేవించి డ్రైవింగ్‌కు చెక్

**రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) డిసెంబర్ 24:**
రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ఒకేసారి నాకాబంది లో భాగంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు,సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది.నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులతోపాటు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్



డ్రైవింగ్,హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి,జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు,వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసు కోవడం జరిగింది. రామగుండం కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# యూఎంవీఎస్ నాయకులకు ఘన సత్కారం

**ముస్లిం సమాజ అభివృద్ధికి కృషి చేయాలి - సయ్యద్ మస్రత్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 24:**
యూఎంవీఎస్ పెద్దపల్లి జనరల్ సెక్రటరీగా ఎన్నికై గెలుపొందిన సైఫుల్ల ఖాన్ తబ్రేజ్ ని, అలాగే ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మౌలానా హాఫిజ్ ఇమామ్, లాయక్ ఉల్లా ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మస్రత్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమం బుధవారం సాయంత్రం సయ్యద్ మస్రత్ వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ, ముస్లిం సమాజ అభివృద్ధికి యూఎంవీఎస్ నాయకులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పెద్దపల్లి పట్టణంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ ఐక్యత, యువత చైతన్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అజ్గర్, సయ్యద్ రెహాన్, ఫెరోస్ ఖాన్, మొహమ్మద్ ఫహీం, వసీం, షకీల్, సయ్యద్ అబ్బు నసీబ్, సద్దాంతో పాటు పలువురు ముస్లిం యువ నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాయకులకు అభినందనలు తెలిపారు.

# సింగరేణి లెవెల్ సైకిల్ రేస్ పోటీలకు కాంటెవాడ బుగ్గాజీ ఎంపిక

**రామగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**



భూపాలపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి ఆర్జీ%--%3, భూపాలపల్లి రీజినల్ లెవెల్ అథ్లెటిక్స్ మీట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మూడు కిలోమీటర్ల సైకిల్ రేస్ విభాగంలో ఆర్జీ-3 ఏరియా ఓసి-1 సేఫ్టీ డిపార్ట్మెంట్‌కు చెందిన జనరల్ అసిస్టెంట్ కాంటెవాడ బుగ్గాజీ మొదటి స్థానంలో నిలిచి ప్రతిభ చాటారు. ఈ విజయంతో ఈ నెల 30, 31 తేదీల్లో శ్రీరాంపూర్ ఏరియాలో జరిగే సింగరేణి కంపెనీ లెవెల్ సైకిల్ రేస్ పోటీలకు ఆయన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సహ ఉద్యోగులు, క్రీడాభిమానులు బుగ్గాజీ గారిని అభినందిస్తూ, కంపెనీ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ సమస్యలపై జీఎంలకు సర్పంచ్ వినతి



**రామగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**
రత్నాపూర్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు బుధవారం సింగరేణి ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఆర్జీ-3 జీఎంను కలిసిన సందర్భంగా సెంటినరీ కాలనీలోని స్టేడియం నుంచి రాంనగర్ వైపు వెళ్లే రహదారిలో మూసివేసిన గేట్‌ను తిరిగి తెరిపించాలని సర్పంచ్ కోరారు. ఈ నెల 31న జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావును కూడా సర్పంచ్ కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు అల్లి రమేష్, పున్నం మని తేజ, బొంగురాల రవి, తన్నీరు ప్రదీప్, భోగే సతీష్, ఇజ్జగిరి సంపత్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల అశోక్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేష్ ఠాకూర్




**జమ్మికుంట, డిసెంబర్24 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి బిజెపి కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ... ఈ జమ్మికుంట కి విధి నిర్వహణ నిమిత్తం వచ్చిన కమిషనర్ ఏడాది కాలంలో పట్టణ అభివృద్ధి లో తనదైన శైలిలో పని చేశారని అన్నారు. వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు సమకూర్చాలని, మరింత కాలం జమ్మికుంటకు సేవలు అందించాలని ఆ దేవుని ప్రార్థించమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు శనిగరపు రవి, నాగపురి విజయ్, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# కేవల్ కిషన్ ముదిరాజ్ జాతరకు పిలుపు

## పెద్దపల్లిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 24: రైతు కూలీల హక్కుల కోసం దోపిడీదారుల గుండెల్లో దడ పుట్టిస్తూ ప్రాణత్యాగం చేసిన ప్రజల మనిషి, ముదిరాజ్ ముద్దుబిడ్డ కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ జాతరను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, రైతు%--%కూలీల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన కేవల్ కిషన్ ముదిరాజ్ త్యాగాన్ని తరతరాలకు చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజ్ సమాజం పెద్ద సంఖ్యలో కదలి వచ్చి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు భూతగడ్డ సంపత్, నూనె పరమేశ్వర్, భూతగడ్డ అజయ్, రాజమల్లు, నక్క సతీష్, నూనె సతీష్, భూతగడ్డ రాకేష్, కుమ్మం శ్రవణ్, వేణు, మల్లయ్య, భూతగడ్డ జయన్న, శ్రీనివాస్, దయ్యాల రాజేశం తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ముదిరాజులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేవల్ కిషన్ ముదిరాజ్ జాతర డిసెంబర్ 26, 2025 (శుక్రవారం) మధ్యాహ్నం 2.00 గంటలకు, మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలోని కేవల్ కిషన్ ముదిరాజ్ స్మృతి వనంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

## నూతన సర్పంచులు, ఉప సర్పంచ్ సన్మాన సభలో మంత్రి శ్రీధర్ బాబు

మంథని, డిసెంబర్ (ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అందరూ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథని శివకిరణ్ గార్డెన్ లో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగం, అంకిత భావం, సేవనిరతి, దీక్ష దక్షతలతో పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ ఆస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. పార్టీలో కొత్త పాతవారిని కలుపుకొని గెలుపొందిన ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి



చేయాలన్నారు. మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల పార్టీల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, రోడ్డ బాపు, నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామన్నపేట నుండి ధర్మారం క్రాస్ రోడ్ వరకు రహదారి పనులు

కోనరావుపేట: డిసెంబర్.24(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం రామన్నపేట నుండి ధర్మారం క్రాస్ రోడ్ వరకు రహదారి అభివృద్ధి పనులురామన్నపేట నుంచి ధర్మారం క్రాస్ రోడ్ వరకు గతంలో మంజూరైన రూ.3 కోట్ల 5 లక్షల పాత నిధులతో రహదారి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రస్తుతం అదే మార్గంలో మరింత అభివృద్ధి కోసం నూతనంగా సుమారు రూ.2 కోట్ల నిధులు మంజూరై, రహదారి పనులు కొనసాగుతున్నాయనిఅభివృద్ధి పనులతో రామన్నపేట, నాగారం తదితర పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత



సౌకర్యవంతంగా మారనున్నాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు నిధులు మంజూరికై కృషిచేసిన చెన్నమనేని విద్యాసాగర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ బీజేపీ ఇన్చార్జ్ వికాస్ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సురేందర్ రావు మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం రామన్నపేట బిజెపి బూత్ అధ్యక్షుడు సుధాగోని సాయి కృష్? , ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు, గుడిసె మల్లయ్య ప్రధాన కార్యదర్శి కొలనూరు కరుణాకర్ రెడ్డి బుర్ర ఆంజనేయులు,పండుగ సుధాకర్,గుడిపాటి సుమన్ రెడ్డి పడమటి మహిపాల్,రాజేష్,బండారి రాజు, శ్రీహరి రెడ్డి, బిజెపి కార్యకర్తలు రామన్నపేట ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ అభ్యర్థులకు శిక్షణ ధృవీకరణ పత్రం అందజేత

జమ్మికుంట, డిసెంబర్24 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం లో సేంద్రియ సహజ వ్యవసాయ ప్రాంతీయ కేంద్రం (ఆర్ సి ఎన్ ఓ ఎఫ్) నాగపూర్ వారి ఆర్థిక సహకారం తో డాక్టర్.వి. ప్రవీణ్ కుమార్, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది కి, రైతులకు సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. రెండవ రోజు బుధవారం డా.వి.ప్రవీణ్ ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే కాషాయాల తయారీ, సర్టిఫికేషన్ విధానం గురించి



రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి వివరించారు.. కేవీకే సీనియర్ సైంటిస్టు హెడ్ డా ఎన్ వెంకటేశ్వర్ రావు ప్రకృతి వ్యవసాయంను గ్రామ స్థాయిలో ప్రోత్సహించడానికి బయో రిసోర్స్ సెంటర్ల ఏర్పాటు కోసం వివరించారు. ఈ కార్యక్రమం ముగింపు లో భాగంగా శిక్షణ లో పాల్గొన్న వారికి శిక్షణ ధృవీకరణ పత్రం ను అందించారు.. ఈ కార్యక్రమంలో సేద్య విభాగ శాస్త్రవేత్త జె.విజయ్, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార్, వెంకటేశ్వర్లు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రత్యేకత, విశిష్టతలను ఉపాధ్యాయిని సోమిని విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులచే వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, యేసు ప్రభువు జననం, ఆయన బాల్యం మరియు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను ప్రతిబింబించే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు క్రిస్మస్ సందేశాన్ని తెలుసుకొని, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, ప్రియాంక, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. క్రిస్మస్ సంబరాలతో గాయత్రి విద్యానికేతన్ ప్రాంగణం సందడి వాతావరణంతో కళకళలాడింది.

# ఎస్ఐఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ముజీవుద్దీన్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 24:



స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షు నిగా సయ్యద్ ముజీవుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్ఐఓ నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జిల్లా ఎన్నికల సందర్భంగా ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఎస్ఐఓ రాజ్యాంగం ప్రకారం ఇస్లామిక్ జ్ఞానం, దైవభక్తి, వివేకం, సంస్థాగత నైపుణ్యాలు వంటి స్పష్టమైన ప్రమాణాల ఆధారంగానే నాయకత్వాన్ని అప్పగిస్తామని తెలిపారు. నాయకత్వం ఒక పవిత్ర నమ్మకమని, నూతన అధ్యక్షుడు ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన సయ్యద్ ముజీవుద్దీన్ మాట్లాడుతూ, 2019 నుండి ఎస్ఐఓతో అనుబంధం ఉన్న తనకు ఫారిన్ యూనిట్ ప్రెసిడెంట్, ఐసీప ఆర్గనైజర్, పీఆర్ %daa% మీడియా సెక్రటరీగా సేవలందించే అవకాశం లభించిందన్నారు. నిష్కమించే నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఖురాన్ మరియు ప్రవక్త సున్నత్ మార్గదర్శకత్వంలో విద్యార్థుల మేధో, నైతిక, సామాజిక అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా చిలుక మర్రి మదన్ మోహన్ నియామకం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24,ప్రజాజ్యోతి



జగిత్యాల జిల్లాలోని పలు కోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరఫున వాదించడానికి కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ జగిత్యాల జిల్లాలోని పలు న్యాయవాదులను కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులుగా నియమించింది, ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా చిలుకమర్రి మదన్ మోహన్, అదనపు న్యాయవాదులుగా అనుమల్ల కృష్? హరి, బెజ్జారపు ప్రవీణ్ కుమార్, సుతారి శ్రీనివాస్, జున్ను రాజేందర్ లు నియామకమయ్యారు వీరు జగిత్యాల జిల్లాలోని పలుకోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని కేసులలో వాదనలు వినిపిస్తారు అని తెలిపారు ఇట్టి నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ శ్ ధర్మపురి అరవింద్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు, బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గోకుల్ రామారావు లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వనపట్ల ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**ఉపసర్పంచుల హక్కుల కోసం పోరాడుతా. ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా: ప్రభాకర్ రెడ్డి**



**వేములవాడ, డిసెంబర్, 24:ప్రజ జ్యోతి**

?వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక రోడ్డు సమీపంలో గల రెడ్డి సంఘం భవనంలో బుధవారం ఉపసర్పంచుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ అర్బన్ మండల ఉపసర్పంచుల ఫోరమ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరమ్ గౌరవ అధ్యక్షుడిగా అనుపురం ఉపసర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మిగిలిన కార్యవర్గ సభ్యులను కూడా ఏకాభిప్రాయంతో ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా పండుగ శంకరయ్య, బెజుగం మహేష్, ప్రధాన కార్యదర్శిగా మచ్చ శేఖర్, సహాయ కార్యదర్శిగా పండుగ శ్రీనివాస్, సలహాదారుడిగా వేముల నాగరాజు, అధికార ప్రతినిధిగా నాగారపు కొమురవ్వ మరియు కోశాధికారిగా సిలువేరి ప్రశాంత్ నియమితులయ్యారు.?ఈ సందరరేగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వనపట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందిస్తున్న ఉపసర్పంచుల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పంచాయతీల అభివ ృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర కీలకమని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, అర్బన్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతానని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలేవైనా ఉంటే నేరుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా క ృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ?ఈ ఎన్నిక పట్ల మండలంలోని ఉపసర్పంచులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..

# డ్యూటీలో ఉన్న హెూంగార్డ్ పై యువకుడు దాడి

**హెూంగార్డు తలపై గాయాలు . ప్రభుత్వ ట్యాబ్ ధ్వంసం**

**చిగురుమామిడి, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి):** చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి పోలీసులపై దాడి ఘటన కలకలం రేపింది. బ్లూ కోల్ట్స్ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విజేందర్, హెూంగార్డ్ రఘురామరాజు డయల్%--%100 కాల్‌కు స్పందించి వివాదాన్ని పరిష్కరించిన అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో బస్టాండ్ సమీపంలో దంపతుల మధ్య జరుగుతున్న గొడవను గమనించారు.పరిస్థితిని అదుపులోకి తీసుకొనేందుకు, ఘటన వివరాలను నమోదు చేయాలనే ఉద్దేశంతో హెూంగార్డ్ రఘురామరాజు ప్రభుత్వ ట్యాబ్ ద్వారా వీడియో చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే దీనికి ఆగ్రహం చెందిన భర్త సందెబోయిన సతీశ్ అకస్మాత్తుగా కర్రతో హెూంగార్డ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో హెూంగార్డ్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలారు.దాడి సమయంలో ప్రభుత్వానికి చెందిన ట్యాబ్ పూర్తిగా ధ్వంసమైంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకుని బాధితుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టుతూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులు సహించబోమని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు

# టీఆర్ఎస్‌డీ రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయండ

**-జిల్లా అధ్యక్షులు డా.వాసంపల్లి ఆనంద్ బాబు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), డిసెంబర్ 24:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర విస్త ృత స్థాయి సమావేశం జనవరి మొదటి వారంలో హైదరాబాద్‌లో జరగనున్నందున,పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు డా.వాసంపల్లి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన,టీఆర్ఎస్‌డీ విధి విధానాలు నచ్చి జిల్లాలో పెద్ద ఎత్తున నాయకులు,కుల సంఘాలు,మహిళలు, యువకులు పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేసిందని ఆయన విమర్శించారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో రానున్న స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి,కార్పొరేషన్,మున్సిపాలిటీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని,ఈ ఎన్నికల్లో మహిళలకు అధికంగా సీట్లను కేటాయిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రజా సమస్యలపై టీఆర్ఎస్‌డీ పార్టీ పోరాడటానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్,నాయకులు గొట్టే రామరాజు,చిలుముల సంతోష్ కుమార్, సంపత్,శివ,మహిళా నాయకురాలు పుల్లూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాజు వెడ్స్ రాంబాయి సినీ నటుడు కనకం వెంకట్ కు ఘన సన్మానం



**జమ్మికుంట, డిసెంబరు24( ప్రజాజ్యోతి ):** ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో నటించిన కనకం వెంకట్ ను బుధవారం అయ్యప్ప స్వామి సన్నిధిలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా గురుస్వామి జయేందర్ మాట్లాడుతూ... కనకం వెంకట్ ఈ ప్రాంతంలో పెద్ద%శీ%పల్లి గ్రామంలో జీవనం కొనసాగిస్తూ సినీ రంగంపై ఇష్టంతో షార్ట్ ఫిలిమ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి నేడు వెండితెర వరకు ఎదగడం గర్వకారణం అని అన్నారు. నేటి వరకు సుమారు 19 సినిమాలలో నటిస్తూ తనదైన శైలిలో సత్తా చాటుకున్నారు. కుబేర, స్కైలాబ్, ఇంటింటి రామాయణం, పొట్టేలు, పిట్ట కథల, మోతే వారి లవ్ స్టోరీ, ఇలాంటి అనేక సినిమాలలో ప్రధాన భూమిక పోషించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారని అభివరి ?ంచారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట హీరో షోరూం అధినేత రాజేం ద్రప్రసాద్, జయ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రతాపరెడ్డి, పబ్బు శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తదితరులు పాల్గొన్నారు...

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు





**కోనరావుపేట: డిసెంబర్.24 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను రైతులు అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కనగర్తి గ్రామ శివారులోని మూలవాగు నుండి రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపు పర్మిషన్ ఇవ్వగా గ్రామస్తులు ట్రాక్టర్లు వాగులోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. ఒక కనగర్తి గ్రామంలోని ఇసుక రీచ్ కు 8 గ్రామాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో తమ పంటచెనులోకి వెళ్లే దారి పూర్తిగా పాడైతుందని, వాగులోని మంచినీళ్ల బావి కి నష్టం జరుగుతుందని, ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో నడపడంతో దుమ్మంతా తమ ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు..... గ్రామంలో గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేసుకున్న తర్వాతనే ఇక్కడ పర్మిషన్ ఇవ్వాలని అంతవరకు ఇక్కడ ఇసుక పర్మిషన్లు ఇవ్వవద్దని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు చేరుకొని రైతులకు సర్ది చెప్పడంతో ఇసుక రవాణా కొనసాగించారు.

# గ్రామపంచాయతీ పక్షాన వృద్ధురాలి అంత్యక్రియలు

**- రంగారావుపల్లిలో ఉచిత అంత్యక్రియలకు శ్రీకారం**



**గంగాధర డిసెంబర్ 24:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. గ్రామంలో లంక భూదమ్మ (వ ృద్ధురాలు) మంగళవారం మరణించగా...ఆమె అంత్యక్రియలను జీపీ పక్షాన నిర్వహించారు. గ్రామంలో ఎవరు మరణించిన గ్రామ పంచాయతీ పక్షాన ఉచిత అంత్యక్రియలు నిర్వహించడానికి జీపీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ ఆమోదం తెలిపింది. దీంతో ఈ గ్రామంలో వ ృద్ధురాలి మ ృతితో నేటి నుండే ఉచిత అంత్యక్రియల కార్యక్రమం అమల్లోకి వచ్చింది. స్థానిక సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి సభ్యులు బండ అంజయ్య, బోనాల లావణ్య, న్యాతరి లింగయ్య, గాలి లక్ష్మి, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్, దుమాల అరుణ దహన సంస్కారాల కైనా ఖర్చు మొత్తాన్ని మ ృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. సేవా కార్యక్రమాలతో తమ జీపీ పాలకవర్గం ముందుకు సాగాలనే సంకల్పంతో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని సర్పంచ్ దాసరి శంకరయ్య తెలిపారు.

# జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి యేసు రక్తం గార్డెన్స్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జగిత్యాల టౌన్, డిసెంబర్24, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి యేసు రక్తం గార్డెన్స్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ సందరరేగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య,జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేష్ , సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,కొలగాని ప్రేమలత సత్యం,మాజీ ఎంపీపీ పాలేపు రాజేంద్ర ప్రసాద్, చర్చి పాస్టర్ లాజరస్, నాయకులు, అధికారులు,క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.